# దావీదు తన శత్రువులను క్షమించాడు

పిల్లల వయసుకు మరియు అవసరాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి వాటిని ఏ క్రమంలోనైనా ఉపయోగించుకోవచ్చు.

**ప్రార్థన :** "ప్రియమైన ప్రభువా, నీవు పరిశుద్ధుడవైనట్టుగా మేంకూడా పరిశుద్ధులంగా ఉండాలని నీవు కోరుతున్నావు ప్రేమ, పవిత్రతలతో నింపబడాలని ఆశిస్తున్నావు. దావీదు మాదిరి నుండి మేం నేర్చుకోవడానికి సహాయం చేయి. మేం ఎటువంటి వ్యక్తులంగా ఉండాలని నీవు కోరుతున్నావో ఆ విధంగా ఉండడానికి నీ పరిశుద్ధాత్మ శక్తి ద్వారా సహాయం చేయి. మా పాపాలను క్షమించు మరియు దావీదువలె ఇతరులను క్షమించడానికి సహాయం చేయి."

**బోధించడానికి సిద్ధపడు :** ప్రకటన 7:9-17లో వ్రాయబడినట్టుగా మనం తెల్లని బట్టలు ధరించుకొని ఉండబోయే పరలోకం గూర్చి తెలుసుకొండి.

ఇక్కడ చూపెట్టినట్టుగా ఒక అంగీ పటాన్ని గీయండి. దానిని చూస్తూ పిల్లలను కూడా గీయమనండి.



- దేవుడు తన పరిశుద్ధత మరియు ప్రేమలను మనకు వస్త్రాలుగా ధరింపజేయాలని కోరుతున్నాడని ఈ అంగీ తెలుపుతుంది.
- దేవుడు తన దృష్టిలో మనలను ఎలా పవిత్రులనుగా నీతిమంతులనుగా మరియు మంచి వానిగా చేశాడో సూచించేందుకు తెల్లని వస్త్రాలనిస్తాడు.
- దావీదు తన శత్రువైన సౌలును ఏ విధంగా క్షమించాడో చదివి వినిపించండి లేదా కంఠత చెప్పండి. (1 సమూ. 24:1-22)
- ఈ కథను కంఠతా చెప్పడానికి ఒక పెద్ద అబ్బాయి లేదా అమ్మాయిని సిద్ధపర్చండి.
- కథ చెప్పక ముందు, శ్రద్ధగా వినమని పిల్లలను కోరండి. దావీదు శత్రువుల పట్ల ఏ విధంగా హుందాగా గౌరవంగా ప్రవర్తించాడో గమనించమని చెప్పండి.

**పిల్లలను క్రింది ప్రశ్నలడగండి :**

- చెడ్డ రాజైన సౌలు దావీదునేం చేయాలనుకొన్నాడు?
- తన శత్రువైన సౌలును చంపడానికి దావీదుకెటువంటి అవకాశం వచ్చింది?
- దావీదు తన శత్రువుమీద పగతీర్చుకొన్నాడా?
- ఇశ్రాయేలీయుల మీద తానే రాజుగా ఉండడానికి దావీదు బలవంతంగా ప్రయత్నించాడా?
- తనను దావీదు చంపకుండా వదిలేసిన తర్వాత దావీదు ఎటువంటి వాడని సౌలు అంటున్నాడు?
- దావీదును చంపడానికి ప్రయత్నించిన తర్వాత సౌలుకెందుకు బాధకలిగింది?

చిన్న పిల్లలు **మత్తయి 5:44** కంఠస్థం చేయాలి.

పెద్ద పిల్లలు **గలతీ 5:22-23** కంఠస్థం చేయాలి.

**కవిత :** ముగ్గురు పిల్లలు కీర్తన 15 నుండి మొదటి మూడు వచనాలు ఒక్కొక్కరు ఒక వచనం కంఠతా చెప్పాలి.

దావీదు సౌలును క్షమించిన విషయాన్ని నాటికగా ప్రదర్శించండి.

- ఆరాధన సమయంలో పెద్దల ముందు నాటికను ప్రదర్శించడానికి ముందుగాచేసి చూసుకోండి.
- ఈ అభ్యాస సమయాన్ని పిల్లలకు బోధించే సమయంగా వాడుకొండి.
- వీలైతే ఒకరిద్దరు పెద్దవారు పిల్లలతో కలిసి, సైనికుల పాత్రలు ధరించాలి.
- ఒకవేళ పిల్లలు దావీదు, సౌలులు ఏం మాట్లాడి ఉంటారో ఊహించగలిగితే, వారిని స్వంతగా సంభాషణలు చెప్పనివ్వండి కేవలం వ్రాసి ఇచ్చిందే చెప్పాలని నిర్బంధించకండి.

- పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సిద్ధపడడంలో సహాయం చేయాలి.
- నాటిక ప్రదిర్శంచిన తర్వాత దాన్ని గూర్చి పిల్లలు పెద్దలను ప్రశ్నలడగవచ్చు.
- పెద్ద పిల్లలు లేదా పెద్దవారు క్రింది పాత్రలు ధరించాలి.

  **సౌలు :** ఒక కంబళి లేక దుప్పటి 'అంగీ' వలె ధరించి యుండాలి.

  **దావీదు :** ఒక అట్టతోగాని కొయ్యతోగాని కత్తిని తయారు చేసుకోవాలి. సౌలు ధరించిన రంగుగల ఒక వస్త్రాన్ని గుడ్డముక్కను మడతబెట్టి చేతిలో పట్టుకోవాలి.
- **సౌలు సైనికులు :** చిన్న పిల్లలతో ఒకరిద్దరు పెద్దవారుండవచ్చు.
- **దావీదు సైనికులు :** చిన్న పిల్లలతో ఒకరిద్దరు పెద్దవారుండవచ్చు.

**నాటిక**

**దావీదు మరియు అతని సైనికులు :** సౌలుకు కనబడకుండా కొండలలో పొదలలో దాక్కొన్నట్టు గదిలో ఒకవైపున్న కుర్చీల వెనుక దాక్కోవాలి.

**సౌలు :** దావీదు మరియు అతని సైనికులు ఎక్కడైతే దాక్కొన్నారో అటువైపు సైన్యాన్ని నడిపించుకొంటూ వెళ్ళాలి. అక్కడికి వెళ్ళిన తర్వాత వారివైపు కాకుండా మరొక వైపు చూస్తూ "శూరులైన నా సైనికులారా వినండి! నేను దావీదునెంతో ద్వేషిస్తున్నాను. ప్రజలు నాకన్నా ఎక్కువగా అతన్ని ఇష్టపడుతున్నారు, పొగడుతున్నారు కాని నేనే రాజును. నేనే రాజైన సౌలును! కాబట్టి వెళ్ళి దావీదును వెదికి చంపండి. వెళ్ళండి! దావీదును చంపండి" అని గట్టిగా చెప్పాలి.

**సౌలు సైనికులు :** సౌలుకు నమస్కరిస్తూ "మంచిది రాజా నీవు కోరినట్టే చేస్తాం" అంటూ దావీదును వెదుకుతున్నట్టుగా దూరంగా వెళ్ళిపోతారు. సౌలు మాత్రం తానెక్కడున్నాడో అక్కడే ఉంటాడు.

**సౌలు :** తన పైనున్న వస్త్రాన్ని తీసి ప్రక్కనబెట్టి సేదదీరినట్టుగా కళ్ళు మూసుకొని కూర్చోవాలి.

**దావీదు సైనికులు :** దావీదూ! చూడు నీ శత్రువైన సౌలు అలసట తీర్చుకొంటున్నాడు వెళ్ళు! వెళ్ళి అతన్ని చంపు!

**దావీదు :** నిశ్శబ్ధంగా కత్తి పట్టుకొని సౌలు వెనకకు వెళ్ళాలి.

**దావీదు సైనికులు :** "చంపు అతడు నీ శత్రువు. ఆలస్యం చేయకు వెంటనే చంపేయి"

**దావీదు :** లేదు నేనతన్ని చంపను. ఇశ్రాయేలు ప్రజల మీద రాజుగా ఉండడానికి దేవుడతన్ని అభిషేకించాడు. అభిషేకం పొందినవాన్ని నేను చంపను.

**దావీదు సైనికులు :** నీకిదే మంచి అవకాశం. వెంటనే చంపు.

**దావీదు :** సౌలుపై వస్త్రం నుండి ఒక ముక్క కత్తిరించినట్టుగా నటించి, అప్పటి వరకు చేతిలో మడతపెట్టి ఉంచిన వస్త్రాన్ని విప్పి పైకెత్తి చూపుతూతన సైనికుల వద్దకెళ్ళాలి. ఆ తర్వాత గట్టిగా "నా రాజా! ఇటుచూడు, నీ పై వస్త్రంలో ఒక ముక్క నా చేతిలో ఉంది. నేను దాన్ని కత్తిరించుకొని వచ్చాను కాని నిన్ను చంపలేదు. నేను ఏ దుష్కార్యముగాని తిరుగుబాటుగాని చేసి అపరాధం మూటగట్టుకోలేదు. నేను నిన్ను ఏ మాత్రం వ్యతిరేకించలేదు. కాని నీవే నన్ను చంపడానికి వేటాడుతున్నావు"

**సౌలు :** ఈ స్వరం నీదేనా? దావీదూ? నా కుమారుడా నేను చాలా బాధపడుతున్నాను. (కళ్ళు తుడుచుకొంటూ) నీవు నాకన్నా నీతిమంతుడవు. నా పట్ల ఎంతో దయగా ప్రవర్తించావు కాని నేనే నీతో సరిగ్గా ప్రవర్తించలేదు. దేవుడు నన్ను నీ చేతుల కప్పగించాడు కాని నీవు నన్ను చంపలేదు. నీవు ఇశ్రాయేలీయుల రాజువౌతావని నాకిప్పుడు కచ్చితంగా తెలిసింది"

పెద్ద పిల్లలు ఇతరులను క్షమించే అంశంపై పాటలు, కవితలు వ్రాయవచ్చు.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net